క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం పరిశీలన



రాయలప్పదొడ్డిలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీఓ దాసానాయక్

బ్రహ్మసముద్రం : ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని ఎంపీడీఓ దాసానాయక్ సూచించారు. శుక్రవారం కన్నేపల్లి, రాయలప్ప దొడ్డి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అచ్యుతానంద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఈనెల 23 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 80 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఎస్సీ-60, బీసీసీ-10, ఎస్టీ-5, బీసీ-4, ఓసీ-1 చొప్పున సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణ తీసుకున్న అభ్యర్థులతో ఏఎఫ్ ఎకాలజీ యాజమాన్యం

కళ్యాణదుర్గం: నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ యూత్ సెంటర్ కోఆర్డినేటర్ శివ శంకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో ఏఎఫ్ యూత్ సెంటర్ ఆధ్వర్యంలో ఇటీవల పలు రంగాల్లో శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ఉచితంగా టూల్ కిట్లు, సర్టిఫికెట్లు అందజేశారు. సీబీఓ కో ఆర్డినేటర్ భాస్కర్ బాబు, ఎఫ్‌పీఓ కో ఆర్డినేటర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఏఎఫ్ ఎకాలజీ గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరేశ్వరుడికి పూజలు

వజ్రకరూరు: స్థానిక నగరేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అమావాస్య పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకం, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



గుండ్లపల్లిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న మండల అధికారులు

బొకుగుప్ప: మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ హరినాథ్ రావు, ఎంపీడీఓ సుబ్బరాజులు శుక్రవారం పరిశీలించారు. నక్కలపల్లి, భూదివర్తి, శ్రీరంగాపురం, గుండ్లపల్లి, నరసాపురం గ్రామాల్లోని 181, 182, 183, 184, 202 నుంచి 205 నంబర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ర్యాంపు, విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీటి వసతిపై పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పీరా, ఈఓఆర్డీ మాధవరెడ్డి, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎస్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి చేతుల మీదుగా జీవీఎస్ఎస్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో జీవీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుషోత్తం నాయక్ సమక్షంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనులు పిల్లలను ఉన్నతంగా చదివించుకుంటే, ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. జీవీఎస్ఎస్ నాయకులు పురుషోత్తం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం

- ఏర్పాట్లు పూర్తి చేస్తున్న అధికారులు
- జాబితాల తయారీలో యంత్రాంగం బిజీ
- బదిలీపై వచ్చిన రెవెన్యూ, పోలీసు శాఖ సిబ్బంది
- రాజకీయ పార్టీల్లోనూ వేడెక్కిన వాతావరణం



సెక్టోరియల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఓ కరుణకుమారి



రాయదుర్గం: త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. రెవెన్యూ కార్యాలయాల్లోనూ హడావుడి కనిపిస్తోంది. అధికారులు, సిబ్బంది నియమక ప్రక్రియ పూర్తి చేశారు. ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో పలు మార్లు సమావేశాలు నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా కృషి చేస్తున్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో మొత్తం 7,11,020 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 3,51,190 మంది పురుషులు, 3,58,760 మంది స్త్రీలు ఉన్నారు. ఇతరులు మరో 70 మంది ఉన్నారు. ఎన్నికలకు సంబంధించి 816 పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన విద్యుత్, మరుగుదొడ్లు ఇతర మౌలిక సౌకర్యాల కల్పనపై దృష్టి సారించారు. ఈ మూడు నియోజకవర్గాలకు సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లను మొత్తం 88 మందిని నియమించారు. ఎన్నికల నిర్వహణలో కీలకమైన రెవెన్యూ, పోలీసు అధికారుల బదిలీ ప్రక్రియ పూర్తయింది. చిత్తూరు, కడప, కర్నూలు ప్రాంతాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సీఐ, ఎస్ఐ, మున్సిపల్ కమిషనర్లకు ఎన్నికల బాధ్యతలు అప్పగించారు. మూడేళ్లకు పైగా ఒకే ప్రాంతంలో పనిచేసిన అధికారులందరికీ ఈ బదిలీ ప్రక్రియ వర్తింపజేశారు. వారంత విధుల్లో చేరిపోయారు. వీరి ఆధ్వర్యంలో పోలింగ్ బూత్‌ల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. ఓటరు జాబితా ముసాయిదా ఫైనల్ పబ్లికేషన్ కూడా పూర్తయ్యింది. ఈవీఎంలు సిద్ధం చేశారు. మాక్‌పోలింగ్‌పై ఓటర్లకు అవగాహన కల్పించారు.

రాజకీయ పార్టీల్లోనూ వేడెక్కిన వాతావరణం

రాజకీయ పార్టీల్లోనూ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఈ నెల మూడో వారం ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందనే ఊహాగానాలు రావడంతో రాజకీయ నేతలు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

సమన్వయంతో పనిచేయాలి..

ఎన్నికలు ఆరంభం నుంచి పూర్తయ్యే వరకు అధికారులంతా సమన్వయంతో సమష్టిగా విధుల్లో పాల్గొనాలని రాయదుర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి, కళ్యాణదుర్గం డీఎస్పీ బీ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ హాల్‌లో సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రసాద్‌బాబు, ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓ, ఎస్ఐ, ఇతర శాఖల్లోని అధికారులు పాల్గొన్నారు.

ఓటర్లు, పోలింగ్ బూత్ వివరాలిలా..

నియోజకవర్గం	పోలింగ్ బూత్‌లు	నియోజకవర్గాల్లో ఓటర్లు	సెక్టోరియల్/మాస్టర్/ రూట్ అధికారులు
రాయదుర్గం	296	2,60,859	74
కళ్యాణదుర్గం	261	2,27,438	60
ఉరవకొండ	259	2,22,723	72

ఏర్పాట్లు పూర్తి



ఎన్నికల ఏర్పాట్లను పూర్తిచేశాం. ఆర్‌ఓల సూచనల మేరకు పోలింగ్ బూత్‌ల వారీగా నెంబర్లు, మౌలిక సౌకర్యాల ప్రక్రియ పూర్తి చేశాం. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఇప్పటికే అధికార యంత్రాంగం బదిలీల ప్రక్రియ పూర్తయ్యింది. కీలకశాఖల్లోని ముఖ్య అధికారులంతా బాధ్యతలు తీసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు చేపట్టేలా కృషి చేస్తున్నాం. ఇందుకు అన్నీ రాజకీయ పార్టీలు సహకరించేలా అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేశాం.

– రాణీసుస్మిత, ఆర్డీఓ, కళ్యాణదుర్గం

నిఘా ముమ్మరం



కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ నిఘాను పటిష్టం చేశాం. మద్యం, డబ్బు, కొత్త వ్యక్తుల కదలికపై నిఘా పెంచాం. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేశాం. అలాంటి చోట లా అండ్‌ఆర్డర్ సమస్య ఉత్పన్నం కాకుండా అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాం. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేస్తాం.

– బీ శ్రీనివాసులు, డీఎస్పీ, కళ్యాణదుర్గం

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సర్వం సిద్ధం



ఉరవకొండ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ మమత

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో ఈనెల 11 నుంచి 16 వరకు జరగనున్న ఇంటర్ జనరల్, ఒకేషనల్ ప్రాక్టికల్స్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రాక్టికల్స్‌కు 183 మంది జనరల్ విద్యార్థులు, ఒకేషనల్ మొదటి సంవత్సరం -132, రెండో సంవత్సరం - 65 మంది హాజరుకానున్నారు. ఈసారి ఇంటర్ బోర్డు ప్రాక్టికల్స్ నిర్వహణలో పలు మార్పులు చేశారు. మార్కుల ఎంట్రీ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఉంటుంది. ఎగ్జామినర్స్ వారి లాగిన్ పాస్‌వర్డ్ ఉపయోగించి, సీసీ కెమెరాల ముందే మార్కులు వేస్తారు. ఉరవకొండలోని అన్ని ప్రయోగశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రోజూ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు.

అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశాం..

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మమత తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నామన్నారు. ప్రభుత్వ ఇంటర్ బాలుర, బాలికల కళాశాల విద్యార్థులతో పాటు మహాత్మా జూనియర్ కళాశాల, చిన్నముస్టూరు, విడపనకల్లు, వజ్రకరూరు మోడల్ స్కూల్ విద్యార్థులు, విడపనకల్లు కేజీబీవీ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.

ప్రతి హామీనీ అమలు చేసిన ఘనత జగనన్నదే

- ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి





సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, ఆలయంలో పూజలు చేయిస్తున్న మెట్టు

రాయదుర్గం: గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్ శ్రీలక్ష్మి, పట్టణ కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, అరవ శివప్పతో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు.

కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమం..

మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన పెద్ద అరిష్టమన్నారు. చంద్రబాబును నమ్మి ఏ పార్టీ జత కట్టినా ఓటమి అనే మాట మూటకట్టుకున్నారన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ వెంటిలేటర్‌పై ఉందని, రాబోవు ఎన్నికల తర్వాత శాశ్వతంగా కనుమరుగవుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో వేసే ప్రతి ఓటూ ఆలోచించి, అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. 22వ వార్డులో నీటిపథకాన్ని పునరుద్ధరించారు. కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, బనాపురం మంజు, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, కడ్డిపుడి నజీర్, వార్డు ఇన్‌చార్జులు పొరాళ్ల శివా, నిజామ్, తిమ్మరాజు, రామాంజనేయులు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిక్కణ్ణేశ్వరుడి సన్నిధిలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు

కణేకల్లు: కణేకల్లులో ప్రసిద్ధిగాంచిన చిక్కణ్ణేశ్వర స్వామిని ఏపీఐఐసీ చైర్మన్, రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. అమావాస్య సందర్భంగా అర్చకులు ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డితో కలిసి ఆయన స్వామిని దర్శించుకున్నారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న బ్రదర్స్ నాగరాజు, రామన్న, హనుమంతు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, వైస్ ఎంపీపీ లీలావతి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, కణేకల్లు పట్టణ కన్వీనర్ టీ కేశవరెడ్డి, జేసీఎస్ మం డల కన్వీనర్ హనుమంతరావు, నాయకులు పాటిల్ చెన్నకేశవరెడ్డి, హళ్లి నాగరాజు, ఆది సద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, యంద్రకాయల వన్నూరప్ప, కురుబ లోకేష్‌గౌడ్, వేమన, వై.చంద్రమోహన్ రెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, పి.ప్రదీప్‌రెడ్డి, సాధత్ పాల్గొన్నారు.

'ఆల్బెండజోల్'తో రక్తహీనత దూరం



కళ్యాణదుర్గంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసున్న ఎంపీపీ మారుతమ్మ, డాక్టర్ విజేంద్ర



బొమ్మనహాళ్‌లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

కూడేరు: అల్బెండజోల్ మాత్రలతో చిన్న పిల్లల్లో రక్తహీనతను నివారించొచ్చని వైద్యాధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. సూపర్ వైజర్లు రవీంద్ర, యశోధ, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పక వేయించుకోవాలని ఎంఈఓలు విజయకుమారి, ఎంఈఓ-2 బాబులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీపీఎస్ నార్తు పాఠశాలలో నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సెట్టూరు: ఆల్బెండజోల్ గుళికలతో పిల్లల్లో వచ్చే రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని ఎంపీపీ లక్ష్మీదేవి, ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-1 లో నులిపురుగుల నివారణ మాత్రలు పిల్లలకు అధికారులు పంపిణీ చేశారు. ఈఓఆర్డీ రఘురామరావు, డాక్టర్ వేణుకార్తికేయ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ, ఎంపీఓ శ్రీధర్, ఏఎన్‌ఎం భారతి పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, జెడ్పీహెచ్ఎస్‌లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 11, 827 మందికి పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి రాజేష్ కుమార్, ఎంపీడీఓ దాసానాయక్, ఏఓ నందకిశోర్, ప్రిన్సిపాల్ సత్యవతమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ రామలక్ష్మి, ఏఎన్‌ఎంలు నాగమణి, రామలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: నులిపురుగుల నివారణ మాత్రలతో రక్తహీనత నుంచి కాపాడుకోవచ్చని వైద్యాధికారులు గీతాభార్గవి, కుమారరాజా, మల్లీశ్వరి తెలిపారు. బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట పీహెచ్‌సీ పరిధిలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ గుళికలు వేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, సూపర్‌వైజర్లు యుగంధర్, ఉమాదేవి, భారతి పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు వైద్యాధికారి ఆసియా ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రాలు శుక్రవారం పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 10,896 విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రసన్న కుమార్, ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండ: స్థానిక రాకెట్ల ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు, పెన్నహోబిళం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రెడ్డి, సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: దురదగుంట ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ మారుతమ్మ, డాక్టర్ విజేంద్ర అల్బెండజోల్ మాత్రలు శుక్రవారం పంపిణీ చేశారు. మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, ఎంపీటీసీ రవి, డీలర్ మల్లి పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో 12,395 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ వైద్యులు రమేష్ తెలిపారు. 1 సంవత్సరం నుంచి తొమ్మిదేళ్లలోపు 12741 మంది చిన్నారులున్నారన్నారు. వైద్యులు బాలాజీనాయక్, రాంకిశోర్, సీహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్లు జెడ్పీ హైస్కూలులో ఎంపీపీ కరణం పుష్పావతి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచు సుశీల, ఎంపీటీసీ ఓబుళేసు, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, వైద్య సిబ్బంది సుగుణ, పర్షహాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొకుగుప్ప: మండల కేంద్రంలోని కేజీబీవీలో ప్రిన్సిపాల్ నాగరత్నాయి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంఈఓ మల్లారెడ్డి పీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రియాంకతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులకు ఎంపీడీఓ, ఎంఈఓలు వైద్యాధికారిణితో కలిసి ఆల్‌బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మాధవరెడ్డి, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, ఏఎన్‌ఎంలు రాదమ్మ, మౌనిక పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలకు స్పందన



వి.కొత్తకోటలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



కలుగోడులో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించిందని పీహెచ్‌సీ వైద్యులు రమేష్ తెలిపారు. 452 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. వైద్యులు బాలాజి నాయక్, సందేశ్‌కుమార్, స్పెషలిస్టు వైద్యులు జ్యోతి, కంటి వైద్య నిపుణులు భాస్కర్ పర్యవేక్షణలో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఎంపీడీఓ గౌరిదేవి, పంచాయతీ కార్యదర్శి శ్వేతపద్మిని, సీహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు , అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే లక్ష్యంగా జగన్ పాలన

విడపనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పేదల ఆరోగ్యమే లక్ష్యమని ఎంపీపీ కరణం పుష్పావతి అన్నారు. శుక్రవారం విడపనకల్లు పీహెచ్‌సీ పరిధిలోని వి.కొత్తకోటలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తిమ్మరాజు, నాయకులు కరణం భీంరెడ్డి, కుళ్లాయిస్వామి, హనుమంతుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం

సెట్టూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని ఎంపీడీఓ నరసింహమూర్తి అన్నారు. శుక్రవారం చింతర్లపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ తరుణసాయి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యులతో వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు, వన్నూరప్ప, చన్నమల్ల, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా

బొమ్మనహాళ్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 11 గంటలకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏరియా కోఆర్డినేటర్ గంగాధర, ఏపీఎం సురేఖ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు.

మంచిచేసిన ప్రభుత్వానికి మద్దతివ్వండి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథరెడ్డి

రాయదుర్గం (డి హీరేహాళ్): మంచి చేసిన జగనన్న ప్రభుత్వానికి రాబోవు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం డీహీరేహాళ్ మండలంలోని మురడి, తమ్మేపల్లిలో ఆయన స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ పద్మనాభరెడ్డి, నాయకుడు మురళీమోహన్‌రెడ్డి ల ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిన సంక్షేమం, అభివృద్ధిపై ఇంటింటా వివరించారు. టీడీపీ చేసిన మోసాలు, పాపాలను గుర్తుచేశారు. కుల మతాలు, పార్టీలు ఏవీ చూడకుండా పేదల సంక్షేమానికి ఖర్చు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కిందన్నారు. రాబోవు ఎన్నికల్లో మేధావులు, యువత, వృద్ధులు, మహిళలు అన్నివర్గాల ప్రజలు ఆలోచించి, ఓటు వేయాలన్నారు. ఈ మూడు నెలల ఎవరిని తట్టినా ఫ్యాన్ గుర్తు మాత్రమే కనిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం. వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు చంద్ర, సర్పంచులు సుదర్శనరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, నాగరాజు, శివరామిరెడ్డి, ఆంజనేయులు, పరమేశ్, రుద్రేష, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్, శివలింగ, కోఆప్షన్ సభ్యుడు హబీబుల్లా, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, నాయకులు సురేష్ యాదవ్, మరళీమోహన్‌రెడ్డి, తొండె వెంకటేశులు, ఈశ్వరరెడ్డి, మహేష్, చిత్రయ్య, హనుమంతరెడ్డి, ఖాసీంపీరా, అంజిరెడ్డి, భీమరెడ్డి, జయరామ్‌రెడ్డి, శివారెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, లోకేష్, నారప్ప, గంగిరెడ్డి, పాలాక్షిరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, నడిపన్న పాల్గొన్నారు.

లైసెన్సు లేకుండా చేపల వేటకు వెళ్లరాదు

గుమ్మఘట్ట: మత్స్యకారులు లైసెన్సు ఫీజు చెల్లించి, చేపల వేటకు వెళ్లాలని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. బీటీ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో మత్స్యకారులు తప్పనిసరిగా లైసెన్సు తీసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. కొందరు మత్స్యకారులు లైసెన్స్‌లు లేకుండా చేపల వేటకు వెళుతున్నట్లు తెలిసిందన్నారు. లైసెన్సు లేకుండా చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలు వర్తించవన్నారు.

నీటి సమస్య పరిష్కారం

కళ్యాణదుర్గం రూరల్: తిమ్మగానిపల్లిలో వారంరోజుల క్రితం తాగునీటి సమస్య ఉండటంతో ఎంపీ తలారి రంగయ్య సహకారంతో బోరు వేశారు. నీరు పుష్కలంగా పడ్డాయి. శుక్రవారం ఎంపీపీ మారుతమ్మ తిమ్మగానిపల్లిలో మోటార్‌ను ఆన్‌చేసి గ్రామంలోకి తాగునీటిని సరఫరా చేశారు.

ధర్మకర్తల మండలికి దరఖాస్తు చేసుకోండి

వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయంలో నూతన ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఈఓ అంగదాల కృష్ణయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా కేంద్రంలోని దేవదాయ ,ధర్మదాయ శాఖ ఏసీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్లాస్టిక్ వినియోగంతో అనర్థం

బొకుగుప్ప: ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి హానికంగా మారి, రోగాలబారిన పడే అవకాశం ఉందని మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రాజెక్టు ఎఫ్ఏ నరసింహులుతో కలిసి గ్రామంలో ర్యాలీ చేశారు. 'ప్లాస్టిక్ వినియోగం మానేద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం' ప్లకార్డులతో ర్యాలీ చేశారు.

కొటేషన్ల ఆహ్వానం

వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జరుట్లరామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో వివిధ పనుల కోసం కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఈఓ అంగదాల కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని జరుట్లరాంపురంలోని జరుట్లరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 20లోపు ఈఓ కార్యాలయంలో కొటేషన్లు అందజేయాలన్నారు. మరిని వివరాలకు ఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కూడేరు: గొటుకూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శుక్రవారం ఇద్దరు గాయ పడ్డారు. స్థానికులు తెలిపిన మేరకు.. అనంతపురానికి చెందిన గుజరీ వ్యాపారులు అక్బర్, సలీం ఆటోలో కూడేరు వైపు వెళ్తున్నారు. అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారిపై గొటుకూరు సమీపంలో ఆటో టైరు పంక్చర్ అయ్యి, అదుపుతప్పి గుంతలోకి దూసుకెళ్లింది. అందులో ప్రయాణిస్తున్న వారు గాయపడ్డారు.

యువకుడికి గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణానికి చెందిన కార్తీక్ అనే యువకుడు బొలెరో వాహనం ఢీకొని గాయపడ్డాడు. వివరాలు... పట్టణంలోని చౌడమ్మ గుడివీధికి చెందిన కార్తీక్ మల్లాపురం రోడ్డు దగ్గర నడిచి వెళ్తుండగా, ఆర్టీసీ బస్టాండ్ వైపు వేగంగా వస్తున్న బొలెరో వాహనం కార్తీక్‌ను ఢీకొనింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కార్తీక్‌ను మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.